# అర్థంకాని ఆమె...

విజయారెడ్డి

ఆమె నాకెప్పుడూ అర్థం కాదు. ఇప్పుడర్థమవుతుందనుకోవడం నా భ్రమ. ఆమె అతిలోక సౌందర్యవతి కాదు. కానీ ఆమెలో ఏదో ఆకర్షణ. అది శరీరానికి సంబంధించినదో, మనసుకు సంబంధించిందో తెలియదు. ఆమె అభిప్రాయాలూ, ఆలోచనలూ పరస్పర విరుద్ధంగా వుంటాయి. ద్వైదీ భావం గోచరిస్తోంది.

ఆమెతో నా పరిచయం..ఉహు...నాతో ఆమె పరిచయం చాలా చిత్రంగా జరిగింది. నా నవల ఓ మాస పత్రికలో ప్రచురితమైంది. నా చిరునామా కూడా ఆ పత్రికలో వేయడం వల్ల మంచి రెస్పాన్సే కనిపించింది. రచయితలకు పాఠకులు రాసే వుత్తరాలు చాలా వరకూ ఎలా వుంటాయో వూహించవచ్చు. అందులో 'ఆమె' వుత్తరం నన్ను ఆకట్టుకుంది.

చాలా చిన్న వాక్యాల్లో తన బాధ రాసుకుంది.

"నేనో అభాగ్యురాలిని...చిన్నప్పుడే కన్నతల్లి పరాయి మగాడితో అతడి గదిలో...అతని మంచం మీద నగ్నంగా వుండటం చూసేను. చిన్న వయసుకు అర్థం కానీ, అయిన చిత్రహింసతో కూడిన ఫీలింగ్. అందరమ్మలూ ఇలానే వుంటారా! ఉహు! వుండరు...అందుకే అమ్మంటే కోపం నాకు. వయసు వచ్చేసరికి, అమ్మ స్నేహితులే (మగ స్నేహితులే) నా వైపు ఆదోలా చూడ్డం, అమ్మతో సంబంధం పెట్టుకున్న వాడే, నన్ను దగ్గరకు తీసుకుని ఒళ్ళంతా నిమరడం, నా వయసు పొంగుల పైన అతని చూపు పడ్డం...ఎంత అసహ్యం వేసిందో...ఆ పరిస్థితుల్లో ఓ మతం కాని యువకుడిని ప్రేమించి, అమ్మా వాళ్ళ చేత తన్నులు తిని, అన్న చేతుల్లో చావు దెబ్బలు తిని, వాళ్ళు తెచ్చిన సంబంధాన్ని చేసుకున్నాను. అతనికి నాకన్నా పాతికేళ్ళు ఎక్కువ. జీవితాన్ని నిరాసక్తంగా గడువుతున్నా...

నా భర్తనే మగడు..తన వ్యాపారం కోసం నన్ను తార్చినప్పుడు...సిగ్గుతో చచ్చిపోతూ...శీలం కోల్పోయి మానసికంగా చితికి పోతూ...వయసు మీరిన అతడు నన్ను శారీరకంగా తృప్తి పర్చలేదు. నా వయసును నేను జోకొట్టలేను. అందుకే నైతికానైతికాలకు తిలోదకాలిచ్చి, నా సుఖాలను నేనూ వెతుక్కున్నా. ఇదంతా ఎందుకు రాస్తున్నానో తెలుసా...మీరు నా కథ రాయండి. నా లాంటి అభాగ్యుల గురించి చెప్పండి".

ఉత్తరంలో ఆమె రాసిన ప్రతి అక్షరమూ నన్ను కదిలించింది. ఆమె నాతో ఉత్తరాల పరిచయం కొనసాగించింది. ఆమె లేఖల్లో నిరాశా, నిస్పృహా, ఆవేదనా, ఆర్ద్రతా, కసి...అన్ని భావాలు కనిపించేవి.

అందరినీ ఎదిరించి, తనంతట తానుగా..ఉన్నతమైన స్థానానికి ఎదిగింది. ఆమె ఆత్మస్థైర్యం ముచ్చట గొలిపింది. ఆర్థికంగా లోటు లేదు. కానీ మానసికంగా, శారీరకంగా ఆమె ఒంటరి...

*** *** ***

మా పరిచయం ఉత్తరాల ద్వారా పెరిగిపోతూనే వుంది. నా ఉత్తరాలే ఆమెకు ఓదార్పయ్యాయి. అలా మొదలైన మా పరిచయం ఓ రోజు అనుకోని మలుపు తిరిగింది. ఓ నవల రాయడానికి ఇన్ఫర్మేషన్ సేకరించడానికి ముంబయ్ వెళ్ళాల్సిన పని బడింది. మాఫియా బ్యాగ్రౌండ్‌లో నేన్రాయబోయే నవల అది.

నాకు ముంబయ్ వెళ్ళడం అదే మొదటి సారి. అప్పుడు గుర్తొచ్చిందామె...

తనుండేదీ ముంబయ్‌లోనే! వెంటనే లెటర్ రాశాను నేను ముంబయ్ వస్తున్నట్టు. తను ఫోన్ చేసి హేపీగా వెల్కం చెప్పింది. నాలో శత సహస్ర కోటి ఆలోచనలు.

మా ఇద్దరి ఉత్తరాల పరిచయంలో సెక్స్ ప్రస్తావన కూడా వుంది. ఆ ప్రస్తావన ఎటు వైపు దారి తీస్తుందో?!

ముంబయ్ బయల్దేరాను.

స్టేషన్ లోనే రిసీవ్ చేసుకుంది. ఆమెను ప్రత్యక్షంగా చూడలేదు. ఎలా వుంటుందో తెలియదు. "నేను మిమ్మల్ని గుర్తుపట్టగలను" అంది. నాలో టెన్షన్.

ఆమె ఎలా వుంటుంది? అందంగా వుంటుందా? సెక్సీగా వుంటుందా? చుడీదార్ వేసుకుంటుందా? నన్నెలా రిసీవ్ చేసుకుంటుంది? ఇలా నా ఆలోచనలు సాగుతున్నాయి. ఇంతలో ఆమె పిలుపు.

*** *** ***

తలతిప్పి చూశాను. మార్వలెస్...బ్యూటిఫుల్..

అపురూప సౌందర్యవతి కాకపోవచ్చు. కానీ ఏదో ప్రత్యేకాకర్షణ ఆమెలో వుంది.

"హయ్" ప్రతిగా పలకరించాను.

"లగేజ్ లేదా?" అంది నా చేతిలో చిన్న బ్రీఫ్ కేస్ మాత్రమే వుండటం చూసి.

లేదన్నట్టు తల అడ్డంగా వూపాను.

"పదండి" అంది.



## హద్దు మీరుతున్న జూహీచావ్లా

జైమెహతాతో పెళ్ళి వాయిదా వేసుకుంటూ వస్తున్న జూహీచావ్లా ఇటీవల 'ఫిర్ బి దిల్ హై హిందుస్థానీ' సినిమా షూటింగ్ సమయంలో షారుక్‌ఖాన్‌తో ప్రవర్తించిన తీరు చూసిన ఎవరికైనా వారిద్దరి మీద అనుమానం కలగక మానదు. ఇక ముద్దు సీన్లలోనూ, బెడ్‌రూమ్ సీన్లలోనూ అయితే జీవించి పారేస్తున్నారు.



ఆమెను అనుసరించాను.

ఆమెకు కారు కూడా వుందన్న విషయం అప్పుడే తెలిసింది. తనే డ్రైవ్ చేస్తుంది. పక్కనే నేను.. ఆమెకు తగులుతూనే కూర్చున్నాను.

సడెన్ బ్రేక్ వేసినప్పుడు, మలుపులు తిరిగినప్పుడు ఆమె మెత్తటి భుజాలు నాకు తగులుతూనే వున్నాయి.

నాక్కావాల్సిన ఇన్ఫర్మేషన్ దొరకడానికి చాలా తక్కువ సమయమే పట్టింది. ఆమెకున్న పరిచయాలు చూసి ఆశ్చర్యపోయాను.

ఆమె చేతి వేళ్ళు చక చకా కదిలి టెలిఫోన్ నెంబర్లు కలుపుతున్నాయి. ఎవరెవరికో ఫోన్ చేసింది. ఎవరెవరినో సంప్రదించింది. సాయంత్రానికల్లా చాలా ఇన్ఫర్మేషన్ దొరికింది. సాయంత్రం ఆరు దాటుతుండగా–

"త్వరగా తయారవ్వండి" అంది. ఎందుకో, ఏమిటో అర్థం కాలేదు.

"హమీద్‌ని కలుద్దాం" అంది.

ఒక్క క్షణం నా పంచేంద్రియాలు పని చేయడం మానేశాయా? అన్పించింది.

హ..మీ..ద్..మాఫియా లీడర్. ముంబయ్‌లో టాప్ టెన్ టెర్రర్ డాన్‌లలో అతనూ ఒకడు.

'అతడిని కలుసుకోవడమా?' నాతో జోక్ చేస్తుందేమో అనుకున్నాను.

"మరి అపాయింట్‌మెంట్?" అన్నాను.

"ఇప్పుడే మాట్లాడాను, రమ్మన్నాడు" అంది.

ఆమెను ఎంత తక్కువ అంచనా వేశానో తర్వాత అర్థమైంది.

సరిగ్గా గంట తర్వాత టైట్ సెక్యూరిటీతో దుర్భేధ్యమైన అతని ప్యాలెస్‌లోకి అడుగు పెట్టాను.

ఆమెను చూసి అతను లేచి వచ్చి హ్యాండ్ ఇచ్చాడు. ఆమె అతడిని ముద్దు పెట్టుకుంది నా

ముందే.

అతనితో ఇంటర్వ్యూ గంటలో ముగిసింది. నేనింకా ఆ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ షాక్ నుంచి బయట పడలేదు.

హోటల్‌కు తిరిగొచ్చాం.

డిన్నర్ పూర్తయి గదిలోకి వచ్చే సరికి పదయింది. డబుల్ బెడ్‌రూమ్ సూట్. ఏ.సీ. పని చేస్తోంది. పెర్ఫ్యూమ్ సువాసనలు వెదజల్లుతోంది.

"మీ పని పూర్తయినట్టేనా?" అడిగింది.

"చాలా థ్యాంక్స్. నేను ఎక్స్‌పెక్ట్ చేయలేదు" అన్నాను సిన్సియర్‌గా.

"ఓహ్..యార్..నో థ్యాంక్సులు..నో మొహమాటాలు" అంటూ ఓ లార్జ్ పెగ్ ఫిక్స్ చేసి నా ఎదురుగా కూర్చుని–

"అలవాటుందా?" అనడిగింది.

లేదన్నట్టు తలాడించాను.

"నేను తాగితే అభ్యంతరం లేదుగా?" అంది.

మళ్ళీ లేదన్నట్టు తలాడించాను.

మెల్లి మెల్లిగా సిప్ చేస్తూ అంది–

"నీ ముందే హమీద్‌ని ముద్దు పెట్టుకున్నందుకు ఫీలయ్యావా?" ఏకవచనంతోనే అడిగింది.

నిజం చెప్పాలంటే ఫీలయ్యాను. కానీ నన్ను నేను తక్కువ చేసుకోవడం ఇష్టం లేక చెప్పాను–

"లేదు" అని.

"నాకు తెలుసు. ఫీలయ్యావు. లీవిట్.. నాతో సెక్స్ ఇష్టమేనా?" డైరెక్ట్‌గా అడిగేసింది!

నేను అదిరిపడి ఆమె వైపు చూశాను.

ఆమె జోక్ చేయడం లేదు.

"మీకు సెక్స్ నాతో ఇష్టమేనా?" లోన నైటీ ముడిని విప్పతూ అంది.

నేనేం ప్రవరాఖ్యుడిని కాను. అందులోనూ ఆ వాతావరణం..ఆమె అందం..

"నేనేం పదహారేళ్ళ అమ్మాయిని కాదు. మీరంటే ఇష్టం. మీరు నా అభిమాన రచయిత అని గుడ్డిగా మిమ్మల్ని అభిమానించి, అమెచ్యూర్డ్‌గా శీలం అర్పించే బాపతు అమ్మాయిని కాదు. అలా అని నేను కాల్ గర్ల్‌నీ కాను. ఇద్దరు పిల్లల తల్లిని... నాకిష్టమైన వ్యక్తితో వెళ్తాను. జస్ట్ ఫరే రిలాక్స్.. ఫిజికల్ రిలాక్స్...తర్వాత మరచిపోతాను. హమీద్‌తో నా పరిచయం అలాంటిదే. నువ్వంటే ఇష్టం...అభిమానం..దీనికి ప్రేమ అనీ, ఇంకా ఏదో త్యాగం అనీ పేరు వద్దు. మళ్ళీ ముంబయ్‌కి మీరు వస్తారో..లేదో..వచ్చినా అప్పుడు నా మూడ్ ఎలా వుంటుందో..ఇప్పుడైతే నేను రెడీ" అంటూ లేచింది.

నైటీ కింద పడింది. లోపల ఏ ఆచ్ఛాదనా లేదు. నన్ను తన గుండెలకు హత్తుకుంది. అలాగే మోకాళ్ళ మీద కూర్చుని నా ఒడిలో తల పెట్టుకుంది.

ఆ రాత్రి గమ్మత్తుగా గడిచింది.

ఆమె శరీరంలోని ప్రతీ అణువూ ఒక్కో కొత్త విషయం చెబుతున్నట్టు అనిపించింది.

వాత్స్యాయనుడు సెక్స్‌లో ఎన్ని రకాల సుఖాలు నిర్వచించాడో, అన్ని రకాల సుఖాలు ఆ రాత్రి అందుకున్నాను.

సెక్స్..సెక్స్..విత్ ఎఫెక్షన్. నా వీపు మీద వున్న నఖ క్షతాలు..గుండెల మీద పడ్డ చుంబన క్షతాల ముద్రలు...

ఆమె పాములా మెలికలు తిరుగుతుంది. కోరికతో రెచ్చిపోతూ, తన చేతలతో రెచ్చగొడుతూ, నన్ను నిద్ర పోనివ్వకుండా...తను నిద్ర పోనివ్వకుండా....

తెల్లవారుతుండగా ఆమె నా గుండెల పైనుంచి లేచింది. చుంబన క్షతాలతో పాటు, కన్నీళ్ళ ముద్రలూ కన్పించాయి. నా ఛాతీ కన్నీటి బిందువులతో తడిసిపోయింది.

"థాంక్యూ డియర్..సెక్స్ విత్ ఎఫెక్షన్ నీ నుంచి లభించింది. ఇష్టమైన వ్యక్తితో సెక్స్‌ను అనుభవించడం వేరు... కోరికను అణచుకోవడానికి సెక్స్‌ను కోరుకోవడం వేరు. మొదటి రకం సెక్స్‌ను నీనుంచి అందుకున్నాను. నాకు అర్జెంట్ పనుంది. వెళ్తున్నాను. నిన్ను స్టేషన్ దగ్గర డ్రైవర్ డ్రాప్ చేస్తాడు" అంటూ ఓ కవరు ఇచ్చింది. అందులో టికెట్టూ, దాంతో పాటు ఒక లెటరూ వున్నాయి.

*** *** ***

ట్రైన్‌లో వస్తుంటే ఆమె జ్ఞాపకాలే..

ఆమె రాసిన ఉత్తరం మడత విప్పాను.

"థాంక్యూ డియర్" అన్న పదమే వుంది. నిట్టూర్చాను.

తర్వాత ఆమెకు చాలా ఉత్తరాలు రాశాను. రిప్లయ్ లేదు. ఫోన్ చేసినా ఆ నెంబర్ మారిందని తెలిసింది.

ఆమెను, ఆమె అందించిన ఆ సుఖాన్ని మరచిపోలేక పోయాను. ఇది జరిగిన సంవత్సరం తర్వాత ఓ లెటర్ వచ్చింది.

వణుకుతున్న చేతులతో విప్పాను.

హలో డియర్.

నేనిప్పుడు లండన్‌లో వున్నాను. ఆ మధ్య యూరప్ ట్రిప్ వేసుకుని వెళ్ళాను (మనం కలిశాక). డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు పెట్టాక గుర్తొచ్చింది, అయిపోయాయనే విషయం.

లండన్‌లో ఓ భారతీయ ఫ్రెండ్ తగిలాడు. తమిళియన్...ఓ రాత్రి అతనికి గెస్ట్‌గా (అర్థమైందనుకుంటాను) వున్నాను. రాత్రంతా అతను నన్ను నిద్ర పోనివ్వలేదు. తెల్లవారు ఝామున నా తెల్లటి పాదాలను తన పెదవులకు అన్చుకుని, అలాగే చాలా సేపు ముద్దు పెట్టుకుంటూ వుండిపోయేడు. తర్వాత చెప్పాడు... తనతో పాటు వుండిపొమ్మని.



## మనీషా కోయిరాలా కసి

ఒకప్పుడు నిర్మాతల్నీ, దర్శకుల్నీ తనచుట్టూ ప్రదక్షిణాలు చేయించుకున్న మనీషాకోయిరాలా, ప్రస్తుతం పోటీ పెరగడంతో తానే వారికి ఫోన్లు చేసి పార్టీలకి పిలుస్తోంది. అంతే కాకుండా అవసరమనుకుంటే తానే వారి గెస్ట్‌హౌస్‌లకి వెళ్లి వస్తోందట. అంత సంపాదించినా ఇంకా దేనికోసమో ఇంత కసి.

అందుకే ఇక్కడ వుండిపోయా...నాకూ అక్కడ బోర్ కొట్టింది...చూద్దాం...మళ్ళీ ఇతను నాకు బోర్ కొట్టినప్పుడో, నేను అతనికి బోర్ కొట్టినప్పుడో ఇండియా వస్తాను...ఎక్కడ..ఎప్పుడు సెటిలవుతానో తెలియదు. హఠాత్తుగా కాషాయం బట్టలు వేసుకున్నా ఆశ్చర్యం లేదు నా మూడ్‌ని బట్టి. కానీ ఒక్క విషయం. ఈసారి వస్తే ముందుగా నీ దగ్గరకే వస్తాను. భయపడకు. ఒకే సారి..మళ్ళీ ఆ అనుభవం పొందుతాను(చాలా పచ్చిగా చెబుతున్నానా?)...ఆ తర్వాత..గుడ్‌బై...గుడ్‌బై ఫరెవర్...అని కనిపించని చోటుకు వెడతాను. ఆ తర్వాత మళ్ళీ మన కలయిక వుండదు. చివరి కలయిక కోసం ఎదురు చూస్తూ వుండు! వుంటాను."

ఆమె రాక కోసం ఎదురు చూస్తున్నాను నేను.

అయితే...

ఇప్పటికీ ఆమె నాకు అర్థం కాదు. ఆమె మనసు అర్థమైనా. నా మనసు అర్థమైనా, ఆమె మాత్రం అర్థం కాదు. అర్థం కాని ఆమె కోసం నేను మాత్రం ఎదురు చూస్తూనే వున్నాను.